Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 సంచిక: 115 హైదరాబాద్ ఆదివారం 7 -01 - 2024 పేజీలు: 8 రూ.4/-






## త్వరలోనే కెసిఆర్ జిల్లాల పర్యటన

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు జిల్లాలలో పర్యటిస్తారని బిఆర్ఎస్ అగ్రనాయకులు, ఎంఎల్ఎ టి.హరీశ్‌రావు వెల్లడించారు. కెసిఆర్ త్వరగా కోలుకుంటున్నారని, సంపూర్ణ ఆరోగ్యవంతుడై ప్రజల మధ్యలోకి వస్తారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఫిబ్రవరిలో ప్రతిరోజు తెలంగాణ భవన్‌కు వచ్చి కార్యకర్తలను కలుస్తారని, త్వరలోనే ఆయన జిల్లాల పర్యటనలు కూడా ఉంటాయని తెలిపారు. తెలంగాణ భవన్‌లో శనివారం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ కిట్లపై కెసిఆర్ గుర్తును తొలగించినా తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్న కెసిఆర్‌కు తొలగించలేరని అన్నారు.బిఆర్ఎస్ హయాంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను రద్దులు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వాయిదాలు వేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలపై ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు దిగితే ఎంఎల్ఎలంతా బస్సు కట్టుకుని బాధితుల వద్దకు వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. ఎవరూ అధైర్యపడొద్దని, ముందు ముందు మళ్లీ మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తల మనోభావాలకు

వివరాలు 2లో

## సోమవారం నుంచి రైతుబంధు నిధులు జమ




**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రాష్ట్రంలో రబీపంటల సాగు ముమ్మరంగా సాగుతున్నందున రైతులకు అవసరమైన పెట్టుబడి కోసం రైతుబంధు నిధులు జమ చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం మంత్రి అధికారులతో రైతుబంధు పథకం అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులు మంత్రికి రైతుబంధు పథకం వివరాలను వెల్లడించారు. ఇప్పటికే 40శాతం మంది రైతులకు నిధులు అందాయని తెలిపారు. 27లక్షల మంది రైతుల ఖాతాలకు నిధులు జమ అయ్యాయని తెలిపారు.మిగిలిన రైతులకు కూడా త్వరితగతిన నిధులు జమ చేయాలని మంత్రి ఆదేశించారు. సోమవారం నుండి అధికసంఖ్యలో రైతులకు రైతుబంధు చేరేలా చూడాలన్నారు. ఈ అంశంపై సంక్రాంతి తర్వాత మరో మారు సమీక్ష నిర్వహిస్తామన్నారు. రైతుల సంక్షేమం , వ్యవసాయం నూతన ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యత అని , గత ప్రభుత్వం నుండి సంక్రమించిన క్లిష్టమైన ఆర్థిక పరిస్థితి ఉన్నా కూడా ఈ ప్రభుత్వం రైతుబంధును సకాలంలో అందజేయడానికి కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్ర రైతాంగం , ప్రజలు రైతుబంధు నిధుల విడుదలపై ఎటువంటి అనుమానాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## తెలంగాణ విద్యారంగాన్ని దేశానికి ఆదర్శంగా నిలపాలి

### - పిఆర్‌టియుటిఎస్ డైరీ ఆవిష్కరణలో సి.ఎం. రేవంత్ రెడ్డి

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని దేశానికి ఆదర్శంగా నిలిచేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో శనివారం పిఆర్‌టియుటిఎస్ నూతన సంవత్సర డైరీని వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. డిసెంబర్ నెల వేతనాలను ఇచ్చినమాట ప్రకారం 5వ తేదీలోగా చెల్లించినందుకు ఎంఎల్‌సి రఘోత్తం రెడ్డి, పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావులు సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే



విద్యాసంవత్సరం ఆరంభం నాటికి ఉపాధ్యాయ పదోన్నతులతోపాటు అన్ని సమస్యలను పరిష్కరించాలని ఎంఎల్‌సి ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, నాయుకులు తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో మా గొంతు నొక్కారు.. అందుకే ఈ యాత్ర

### - కేంద్రంపై ఖర్గే ధ్వజం



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:** పార్లమెంట్‌లో సమస్యలను ప్రస్తావించడానికి ప్రభుత్వం అవకాశం ఇవ్వని కారణంగానే తమ పార్టీ భారత్ న్యాయ యాత్రను చేపడుతోందని కాంగ్రెస్ అద్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శనివారం తెలిపారు. మణిపూర్ నుంచి మహా రాష్ట్ర వరకు రాహుల్ గాంధీ సారథ్యంలో జరగనున్న భారత్ న్యాయ యాత్ర జనవరి 14న ప్రారంభం కానున్నది. 6,713 కిలోమీమీటర్ల ఈ యాత్రలో రాహుల్ గాంధీ బస్సులో, పాదయాత్రగా సాగుతారు. ఈ యాత్ర ప్రధానంగా దేశం ఎదుర్కొంటున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్యలను ప్రధానంగా కేంద్రీకరిస్తుందని శనివారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో ఖర్గే తెలిపారు. ఈ యాత్రలో పాల్గొనవలసిందిగా ప్రతిపక్ష ఇండియా కూటమి నాయకులను, పౌర సమాజం సభ్యులను కూడా ఆహ్వానించినట్లు ఆయన చెప్పారు.గతంలో దక్షిణ భారతం నుంచి ఉత్తర భారతం వరకు కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు నిర్వహించిన భారత్ జోడో యాత్ర తరహాలోనే తూర్పు భారతం నుంచి పశ్చిమ భారతం వరకు..మణిపూర్ నుంచి ముంబై వరకు ఇప్పుడు చేపట్టనున్న భారత్ న్యాయ యాత్ర కూడా ప్రభావవంతంగా, మార్పుకు దోహదపడే విధంగా ఉంటుందని ఇదివరకు కాంగ్రెస్ తెలిపింది. ఈ యాత్ర ద్వారా ప్రజల మాటలు వింటామని ఖర్గే తెలిపారు. మరి కొద్ది నెలల్లో లోక్‌సభ న్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ యాత్ర ప్రారంభం కానున్నది. మొత్తం 66 రోజులపాటు సాగే ఈ యాత్ర 110కి పైగా జిల్లాలు, 100 లోక్‌సభ నియోజకవర్గాలు, 337 అసెంబ్లీ నియోజకవర్గాలను తాకనున్నది. మణిపూర్‌లో దురదృష్టకర ఘటనలు చోటుచేసుకున్నాయని, కాని అన్ని చోట్ల ఉపన్యాసాలు, ఫోటో సెషన్లు ఇచ్చే ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం ఆ రాష్ట్రాన్ని సందర్శించలేదని ఖర్గే విమర్శించారు. ప్రతిపక్ష నాయకులను బెదిరించి లొంగదీసుకోవడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి), సిబిఐ, ఆదాయం పన్ను శాఖలను దురినియోగం చేస్తోందని ఆయన ఆరోపించారు. కేంద్రం ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదించిన కార్మిక చట్టాలు, క్రిమినల్ చట్టాలను ప్రస్తావిస్తూ ఇవి నియంతృత్వాన్ని సూచిస్తున్నాయని ఆరోపించారు.

## తొమ్మిదో అంతస్థులోకి సిఎం రేవంత్‌రెడ్డి చాంబర్..!



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన చాంబర్‌ను తొమ్మిదో అంతస్థులోకి మార్చుకోనున్నట్టు తెలిసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి గా అనుముల రేవంత్ రెడ్డి 2023 డిసెంబర్ 7వ తేదీన బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ సచివాలయంలో ప్రస్తుతం ఆరో అంతస్తులో రేవంత్ రెడ్డి చాంబర్ ఉంది. అయితే ఈ చాంబర్ నుంచి 9వ అంతస్తులోకి మారాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. తెలంగాణ సచివాలయంలోని 9వ అంతస్తును రేవంత్ రెడ్డి శనివారం పరిశీలించారు. రేవంత్ రెడ్డికి తొమ్మిది లక్కీ నెంబర్. దీంతో 9వ ఫ్లోర్‌లోకి రేవంత్ రెడ్డి మారనున్నారు. 9వ ఫ్లోర్ లో రేవంత రెడ్డి చాంబర్‌లో అవసరమైన ఇంటీరియర్, ఫర్నీచర్‌ను అధికారులు సిద్ధం చేస్తున్నారు. తెలంగాణలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కొత్త సచివాలయ భవనాన్ని నిర్మించారు. 28 ఎకరాల విస్తీర్ణంలో 265 అడుగుల ఎత్తుతో ఈ నిర్మాణాన్ని చేపట్టారు. 11 అంతస్తుల సచివాలయంలో 6వ అంతస్తులో పరిపాలన కేంద్రీకృతం అయ్యింది. సిఎం కార్యాలయం, మంత్రివర్గ సమావేశ హాల్ ఆరో అంతస్తులో సిఎం చాంబర్‌ను ఏర్పాటు చేశారు. మంత్రుల కార్యాలయాలను 2 నుంచి 5 అంతస్తుల్లో ఏర్పాటు చేశారు

## వారి ఆలోచనలు సాగవు.. బడ్జెట్ అంచనాలకే దరఖాస్తులు

### - ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :**మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రజాపాలన కౌంటర్ ను పరిశీలన చేసి దరఖాస్తుదారులకు ప్రజా పాలన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యం తెస్తామని హామీ ఇచ్చామని గుర్తుచేశారు. సంపద సృష్టించి పేదలకు పంచుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేశామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ. 10 లక్షలకు పెంచామన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. బడ్జెట్ అంచనాలకే దరఖాస్తులు స్వీకరిస్తున్నామని వెల్లడించారు. ధనిక రాష్ట్రాన్ని బిఆర్ఎస్ అప్పుల రాష్ట్రంగా మార్చిందని ఆరోపించారు ఉప ముఖ్యమంత్రి.దోపిడీ చేయకుండా సంపదను ప్రజలకు పంచిపెడతామని ఎన్నికల్లో హామీ ఇచ్చామని భట్టి విక్రమార్క అన్నారు. కానీ, అమలు చేయని 3 ఎకరాల హామీ మాదిరిగానే 6 గ్యారంటీలు అమలు కాకుండా ఉంటే బాగుండు అని కొంత మంది అనుకుంటున్నారని మండిపడ్డారు. వారి ఆలోచనలు సాగవు.. ఎన్ని కష్టాలు ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేదు, అందుకే శ్వేత పత్రాలను తీసుకొచ్చామన్నారు. తాము అధికారంలోకి రాగానే ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు ఇస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## త్వరలోనే కెసిఆర్ జిల్లాల పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

అనుగుణంగా పార్టీ నడుస్తుందని వెల్లడించారు.కాంగ్రెస్ విపరీత చర్యలపై ఉద్యమిస్తామని హరీశ్‌రావు తెలిపారు.

**తెలంగాణ కోసం రాజీనామాలు చేశాం తప్ప రాజీపడలేదు**

తెలంగాణ కోసం ఉద్యమంలో రాజీనామాలు చేశాం తప్ప రాజీ పడలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వ తీరును చూస్తుంటే ఏడాదిలోనే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదనిపిస్తోందని తెలిపారు. కొన్ని చోట్ల వడ్ల పైసలు కూడా పడలేదని మండిపడ్డారు. రైతు బంధు కూడా ఇంకా వేయలేదని ఆరోపించారు. ఇలా అయితే రైతు వ్యవసాయం ఎలా చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అభివృద్ధి చేసినప్పటికీ దుష్ప్రచారం వల్ల ఓడిపోయామని ఆయన తెలిపారు. పదేండ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినా ప్రతిపక్షాల దుష్ప్రచారం వల్ల ఓడిపోయామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు కేవలం స్పీడ్ బ్రేకర్ లాంటివని హరీశ్‌రావు అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రద్దు చేస్తూ కాంగ్రెస్ రద్దులు, వాయిదాలు అన్నట్లు గా నడుస్తోందని అన్నారు. శాసనసభలో తొలిసారి ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నామని, తమ సత్తా ఏంటో చూపిద్దామని కార్యకర్త లకు పిలుపునిచ్చారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## సీఎం రేవంత్ రెడ్డికి కలిసిన షర్మిల..

**- తన కుమారుని పెళ్లికి ఆహ్వానం**



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డిని వైఎస్ షర్మిల కలిశారు. ఈరోజు (జనవరి 6వ తేదీ శనివారం) జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి చేరుకున్న షర్మిల.. ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. తన కుమారుడి వివాహానికి రావాలని ఆహ్వానించారు. తెలంగాణ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రేవంత్ రెడ్డిని మొదటిసారి కలిసిన షర్మిల.. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం.. ఇద్దరు కలిసి పలు విషయాలపై చర్చించుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో.. షర్మిలకు రేవంత్ రెడ్డి పలు సలహాలు, సూచనలు ఇచ్చినట్టు తెలుస్తోంది. భవిష్యత్తులో తన సపోర్ట్ ఉంటుందని హామీ ఇచ్చినట్టు సమాచారం.వైఎస్ షర్మిల కుమారుడు వైఎస్ రాజారెడ్డితో ఈ నెల 18న అట్లూరి ప్రియ నిశ్చితార్థం జరగనుంది. ఫిబ్రవరి 17వ తేదీన వివాహం జరగనుంది. ఈ నేపథ్యంలో ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద షర్మిల తొలి ఆహ్వాన పత్రికను ఉంచి.. వైఎస్సార్ ఆశీస్సులు తీసుకున్నారు.. ఆ తర్వాత ఏపీ సీఎం జగన్‌ను కలిసి పెళ్లికి ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డిని వైఎస్ షర్మిల కలిశారు. హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి రేవంత్‌ను కలుసుకున్నారు. తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి పెళ్లికి రావాలని ఆహ్వానించారు.ఇదిలా ఉంటే.. షర్మిల తన పార్టీ వైఎస్ఆర్టీపీని ఇటీవలే కాంగ్రెస్‌లో విలీనం చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ సమక్షంలో వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో అధిష్ఠానం.. ఆమెను ఏపీలో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలిగా నియమించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఏపీలో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ఏపీలో పటిష్టం చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది.


తెలంగాణ రాష్ట్ర కేబుల్ టీవీ యాజమాన్యాల ఆత్మీయ సమ్మేళనం

నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రభుత్వానికి అభినందన కృతజ్ఞత సభ

కేబుల్ టీవీ యాజమాన్యాల హక్కులు, పరిష్కారాల గురించి ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రభుత్వంతో చర్చించే కోర కమిటీ ఎన్నిక

**ఆహ్వానం:**

కే.కోటేశ్వర్‌రావు (కే.కే.ఆర్)
సిఎండి, ఎన్ 24 న్యూస్ టీవీ & మీడియా టుడే టీవీ
సెల్: 90524 77378

ఎచ్.వి. చలపతి రాజు
సిఎండి, న్యూస్ 9 టుడే
సెల్: 93999 50505

అనంచిన్ని వెంకటేశ్వరావు
సిఎండి, ఏడబ్ల్యూజెఏ టీవీ & ఎక్స్‌క్లూజివ్ టీవీ

దేవేందర్
సిఎండి, కోవా టీవీ & మన బతుకమ్మ టీవీ

**స్థలం:**

సోమాజిగూడ ప్రెస్ క్లబ్

తేది: 08-01-2024

సమయం: సోమవారం మధ్యాహ్నం 2-00 గం॥లకు


# ముగిసిన ప్రజాపాలన.. వామ్మో ఇన్ని దరఖాస్తులా..?

# ఎక్కువగా ఆ పథకాల కోసమేనట....

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ ముగిసింది. డిసెంబర్ 28 నుంచి ఈరోజు (జనవరి 6) వరకు గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించిన ప్రభుత్వం.. ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించిన విషయం తెలిసిందే. అయితే.. పది రోజుల్లో మొదటి రెండు మూడు రోజులు.. చివరి రోజుల్లో భారీగా ప్రజలు తమ దరఖాస్తులు ఇచ్చినట్టు తెలుస్తోంది. ప్రజాపాలన గడువు ముగియగా.. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో కలిపి మొత్తంగా సుమారు కోటి 30 లక్షల దరఖాస్తులు వచ్చి ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కాగా.. ఈ ప్రజాపాలనలో మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లతో పాటు కొత్త రేషన్ కార్డుల కోసం ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది.ఈ పది రోజుల్లో వచ్చిన దరఖాస్తులను అధికారులు.. ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లోకి అప్‌లోడ్ చేయనున్నారు. ఈ ప్రక్రియను ఈనెల 17న పూర్తి చేయాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. డేటా ఎంట్రీ పూర్తయిన తర్వాత.. ఆరు గ్యారెంటీల్లోని పథకాల లబ్దిదారులను ప్రభుత్వం ఎంపిక చేయనున్నట్టు సమాచారం. అయితే.. ఆధార్ కార్డుల్లో మార్పుల వల్లనో.. లేదా స్థానికంగా అందుబాటులో లేకపోవటం వల్లో చాలా మంది ప్రజాపాలనలో దరఖాస్తులు ఇవ్వలేకపోయారు. అయితే.. అలాంటి వాళ్లు.. తమకు పథకాలు వర్తించవేమోనని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ ముగిసినా ప్రజల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రేపటి నుంచి ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల్లో అప్లికేషన్లను స్వీకరించనున్నారు. ఈ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు.





# ప్రజల వద్దకు ప్రజా పాలన తెచ్చాం: మంత్రి జూపల్లి

**తెలంగాణ వీణ/జుక్కల్ :** కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ నియోజకవర్గం బీచ్కుందా మండలం రాజారాం తండాలో ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావుతో కలిసి ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు దరఖాస్తులు స్వీకరించారు. అంతకుముందు చారిత్రాత్మక కౌలాస్ కోటను జూపల్లి కృష్ణారావు సందర్శించారు. ఎంతో ప్రసిద్ధి చెందిన కౌలాస్ కోటను అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. దీనిపై ప్రతిపాదనలు రూపొందించి, నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారు. కౌలాస్ కోట అభివృద్ధిపై త్వరలోనే సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని మంత్రి జూపల్లి ఆరోపించారు. పదేళ్ల పాలనలో గ్రామాలు, తండాల్లో సౌకర్యాలు లేవు, అభివృద్ధి శూన్యమని మండిపడ్డారు. ఎల్లారం తాండాకు ఇప్పటి వరకు ఎమ్మెల్యే, ఎంపీ వచ్చినా దాఖలాలు లేవన్న ఆయన రెవెన్యూ శివారు లేదు, గూగుల్ మ్యాప్ లో ఈ తాండ పేరు లేదని ప్రజలు అంటున్నారని తెలిపారు. ఇదీ బిఆర్ఎస్ పాలనలో పరిస్థితన్నారు. ఇవ్వన్ని చూసే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని చెప్పుకొచ్చారు.ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజల వద్దకు ప్రజా పాలన తెచ్చామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి రెండు హామీలను అమలు చేశారని వెల్లడించారు. ఆరు గ్యారంటీల అమలుకే ప్రజా పాల నలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నాం.. దశల వారీగా మిగితా హామీలను అమలు చేస్తామని మంత్రి జూపల్లి తెలిపారు.



# నాచారం డీపీఎస్‌లో

# ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం...

**తెలంగాణ వీణ/నాచారం:** 'శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం' 2024, జనవరి 6వ తేదీ సాయంత్రం 4:00 గంటలకు నాచారం డీపీఎస్ క్యాంపస్ లో ఘనంగా జరిగింది. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామానుజ చినజీయర్ స్వామీజీ ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు విచ్చేసిన అతిథులు, భక్తులకు డీపీఎస్, పల్లవి స్కూల్స్ చైర్మన్ శ్రీ మల్కా కొమరయ్య ఘనస్వాగతం పలికారు.ఈ వేడుకకు హాజరైన భక్తులందరూ అయోధ్య నుంచి వచ్చిన అక్షతలు పొందారు. దేశప్రజలంతా శ్రీ రామ జన్మభూమిలో 2024, జనవరి 22న జరగనున్న రామమందిర ప్రారంభోత్సవం కోసం శతాబ్దాలుగా ఎదురు చూస్తున్నారు. ఇన్నేళ్ల కోరిక ఎట్టకేలకు నిజమైన సందర్భంగా, ఆ ప్రారంభోత్సవ ప్రాముఖ్యత గురించి ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామీజీ వివరించారు. ఆయన మాట్లాడుతూ.."భారతీయులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల సాకారమైంది. రాముడి ఆశీస్సులు డీపీఎస్, పల్లవి స్కూల్స్ లోని విద్యార్థులపై ఎల్లప్పుడూ ఉండాలి. ఇంతటి గొప్ప కార్యక్రమానికి వేదికను ఏర్పాటు చేసిన మల్కా కొమరయ్య, పల్లవి దంపతులు ధన్యులు" అన్నారు. అలాగే రాముడి గుణగణాల నుంచి రామాయణంలోని ప్రముఖ ఘట్టాల వరకు ఆయన భక్తులకు సవివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ బండారు లక్ష్మారెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, నాచారం ఎస్ హెచ్ ఓ శ్రీ ఎం.ప్రభాకర్ హాజరయ్యారు. అలాగే ప్రముఖ నాయకులు ఈ వేడుకలో పాల్గొన్నారు. గౌరవ అతిథులకు డీపీఎస్, పల్లవి స్కూల్స్ చైర్మన్ శ్రీ మల్కా కొమరయ్య, సీఈఓ మల్కా యశస్వి దగ్గరుండి స్వాగతం పలికారు. తొలిసారిగా డీపీఎస్ క్యాంపస్లో నిర్వహించనున్న వేడుకలకు 12 వేల మందికి పైగా హాజరయ్యారు. ఈ వేడుకను విజయవంతం చేసేందుకు నిర్వాహకులు చేసిన విస్తృత ఏర్పాట్లను అతిథులు, ప్రేక్షకులు అభినందించారు.



# బాలలను బడిలో చేర్పించండి: జిల్లా జడ్జి సూచన

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ శనివారం స్థానిక పవర్ పేట లోని మేదర్ల కాలనీలో బాల కార్మికులపై ఆరా తీశారు, తల్లిదండ్రులు వారి పిల్లలను బడికి పంపకుండా పనిలో పెట్టి పనులు చేస్తున్నారా అని ఇంటింటికి వెళ్లి సమాచారాన్ని తెలుసుకోవడం జరిగింది. .ఆపరేషన్ స్వేచ్ఛ 2024 కార్యక్రమం లో భాగంగా ఈరోజు ఈ కాలనీ సందర్శించి, తల్లితండ్రులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించటం జరిగిందని ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలకు విద్యా బోధనలో చెప్పించి ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని పిల్లల కు మంచి భవిష్యత్తు ఏర్పాటు చేయవలసిన




బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో దిశా సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి ప్రియా, ఏ ఎల్ జె.గోపాల కృష్ణ , ప్యానల్ లాయర్స్ కే.కృష్ణ రావు, కే.సత్యనారాయణ.జి.విజయ్ భాస్కర్, హెల్ప్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు .తదనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బహవనం నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ ఆధ్వర్యంలో " మానవ అక్రమ రవాణా సంస్థ నిరోధం " అంశం పైన సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్ష నందు " మానవ అక్రమ రవాణా సంస్థ నిరోధం " పైన తీసుకుంటున్న చర్యలు, బాధితులకు అందిస్తున్న వసతుల పైన తీసుకోవలసిన చర్యల పైన చర్చించటం జరిగిందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం .వెంకటేశ్వరులు, చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె .పద్మావతి . డిసి పిఓ సూర్య చక్రవేణి, కన్స్యూమర్ ఫోరమ్ మెంబెర్ నాగలక్ష్మి , సర్కిల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, పనెల్ లాయర్స్ మరియు సంబంధిత అధికారులు పాల్గున్నారు.

# వైఎస్ఆర్ చేయూత మహిళా మార్ట్ ప్రారంభం...

**- అతివలే వాటాదారులుగా వైఎస్ఆర్ చేయూత మహిళా మార్ట్... - పాల్గొన్న జెడ్పి చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు..**

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు/నూజివీడు:** పేద మహిళల ఆర్ధిక స్వయం సంవృద్ధి సాధనకోసం స్వయం సహాయక మహిళల బాగస్వామ్యంతో ఏర్పాటు అవుతున్న వైఎస్ఆర్ చేయూత మహిళా మార్ట్ లు ఇప్పటికే సత్ఫలితాలు అందిస్తున్నాయని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ చెప్పారు. శనివారం నూజివీడు మండలం లోని 62 గ్రామసంఘాలలోని 18,643 సభ్యులు ఒక్కొక్కరు రూ.200/- వాటాధనంతో కూడిన రూ. 36 లక్షల పెట్టుబడితో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ చేయూత మహిళా మార్ట్ ను నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రారంభించారు. కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్ష్ రాజేంద్రన్, జెడ్పి వైస్ చైర్మన్ జి. కృష్ణంరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్లు పగడాల సత్యనారాయణ, కొమ్ము వెంకటేశ్వరరావు, యంపిపి ఆరేపల్లి శిరీషా, వైస్ ఎంపిపిలు అక్కినేని శ్రీవాణి, దండుబోయిన స్వర్ణలత, సెర్ఫ్ అసిస్టెంట్ డైరెక్టర్ మహిత, ఎపిఎం దయాల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ ప్రతి మహిళా తన కాళ్లపై నిలబడి తన కుటుంబం కోసం ఆర్ధికంగా నిలదొక్కుకొనేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేయూత, ఆసరా, వంటి





ఎన్నో కార్యక్రమాలను చేపట్టారన్నారు. ఒక కుటుంబంలో వెలుగులు నింపడంలో మహిళ విలువ ఎంతో ఉందన్నారు. అటువంటి మహిళల పేరిటే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జంగారెడ్డిగూడెం, చింతలపూడిలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ చేయూత మహిళ మార్ట్ లు సత్ఫలితాలనిస్తూ ఆర్ధికాభివృద్ధి చెందుతున్నాయన్నారు. నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారవేత్తలుగా ముందడుగు వేస్తున్నారన్నారు. మహిళా సాధికారితకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కృషికి వైఎస్ఆర్ చేయూత మహిళా మార్ట్ లు తార్కాణంగా నిలుస్తాయన్నారు. మహిళా మార్ట్ లో వచ్చే లాభాలను ఏడాదికి ఒకసారి సభ్యులకు పంచడం జరుగుతుందన్నారు. ఈ మహిళా మార్ట్ లో నిత్యవసర వస్తువులు కొనుగోలు చేసి మహిళా సంఘాలకు అండగా నిలవాలన్నారు. డిఆర్ డిఏ పిడి డా. ఆర్. విజయరాజు మాట్లాడుతూ నూజివీడులో ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ 18 వేల మంది స్వయం సహాయక మహిళా సంఘాల భాగస్వామ్యంతో మండల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు. ఇందుకు రూ. 36 లక్షల మూలధనాన్ని ఒకోక్క సభ్యురాలు రూ. 200/-లు వాటా ధనంతో సమకూర్చుకోవడం జరిగిందన్నారు. ఆయా కంపెనీల నుండి నేరుగా నాణ్యమైమ సరుకులు తక్కువ ధరకు స్వయం సహాయక సంఘాలకు అందించడమే ధ్యేయంగా ఈ మార్ట్ నడవనుందన్నారు.

## భూ రీసర్వే రైతులకు సంతృప్తి నిచ్చే విధంగా ఉండాలి..


**- ఎఫ్ లైన్ పిటీషన్లు రాకుండాలి తగిన జాగ్రత్తలు లితీసుకోవాలి..**

**- జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి.**



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** భూహక్కు, భూ రక్ష పథకానికి సంబంధించిన రీసర్వే పనులు రైతులకు సంతృప్తి నిచ్చే విధంగా సర్వే చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో రీ సర్వేకు సంబంధించిన సమస్యల అంశాలపై జిల్లాలోని సర్వేయర్ల ట్రైనింగ్ కార్యక్రమం ఎడి సర్వే పి. లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి పాల్గొని మాట్లాడుతూ భూ సర్వే పనులు రైతులకు తృప్తినిచ్చే విధంగా సర్వే చేపట్టి నివేదికలు రూపొందించాలన్నారు. ఎఫ్ లైన్ సంబంధించన పిటీషన్లు స్పందన కార్యక్రమంలో రైతుల దగ్గర నుంచి వస్తున్నాయని వీటిని దృష్టిలో పెట్టుకొని ఎఫ్ లైన్ పిటీషన్లు రాకుండా మండల సర్వేయర్లు క్షేత్రస్థాయికి వెళ్లి రీసర్వేకు సంబంధించిన మార్గదర్శకాల ప్రకారం సర్వే జరిగిందా లేదా అనేది తెలుసుకోవాలన్నారు. రీసర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించి రీసర్వే నివేదిక పరిశీలించి స్పష్టతను గ్రహించాలన్నారు. ఈ సమావేశంలో ఎఫ్ లైన్ పిటీషన్లు, రీసర్వే ప్రతిపాదనలు, భూముల గుర్తింపు, స్టేజివారీ రీసర్వే అప్లైయి చేయడం, రీసర్వే అప్లయి, గ్రౌండ్ ట్రూత్ లో సందేహాలు, బౌండరీస్ సమస్యలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. బాధ్యతాయుతంగా సర్వేయర్లు సర్వే చేపట్టి దీనిపై ఎటువంటి పిటీషన్లు రాకుండా జాగ్రత్త పడాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం నూతన మరియు సంక్రాంతి సందర్భంగా సర్వేయర్లు ఏర్పాటు చేసిన కేక్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి కట్ చేసి అందరికి నూతన మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు, జిల్లాలోని డివిజన్, మండల, గ్రామస్థాయి సర్వేయర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న పిఎస్‌సిఎస్ డైరెక్టర్ సంజీవయ్య



**తెలంగాణ వీణ న్యూస్/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో రైతులు ఎంతో కష్టపడి పండించిన పంట మొత్తం దళర్ల చేతిలోకి వెళ్తుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు.గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న ఐ కే పి లో చాలా కుంభకోణం జరుగుతుందని,మమ్మల్ని పట్టించుకునే వారే లేరంటు శనివారం చేబర్తి గ్రామ పంచాయతీ వద్ద మాట్లాడారు.20 బస్తాలు వడ్లు కాంట పెడితే అందులో 02 బస్తాలు కట్ అవుతాయని అందుకు సరే అంటేనే కాంట పెడతాం అంటున్నారని, రైతులు ఏం చేయాలో దిక్కు తోచక దళార్లు ఎం చెబితే అదే వింటున్నామని అన్నారు.చేబర్తి లో రేషన్ డీలర్ గా పనిచేస్తున్న దాచిరి సంజీవయ్య రైతుల వద్ద వడ్ల ఇంచార్జీగా పనిచేస్తూ,రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. ఒక లారికి 40 కిలోలవి 15 బ్యాగులు సంజీవయ్య పేరు మీద పెట్టుకున్నారని, రైతులు శ్రీ రామాంజనేయ రైస్ మిల్ వద్దకు వెళ్లి ఆరా తీయగా అసలు విషయం బయట పడిందని,అందుకు సంజీవయ్యని రైతులు నిలదీయగా అతను తప్పు చేసినట్టుగా ఒప్పుకున్నాడని అన్నారు.రైతులు వెంటనే మర్కుక్ మండల తహసీల్దార్ కు సంజీవయ్య పైన కఠిన చర్య తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు ర్యాకం యాదగిరి,గుర్రాల సురేష్,కొంతం గణేష్, గుర్రాల సాయిబాబా, కుమ్మరి బాబు, షమ్మని రాజు, రామిండ్ల అనిల్,తదితరులు పాల్గొన్నారు.



## నూతన హైకోర్టు నిర్మాణానికి కేంద్రం సహాయ సహకారం అందించాలి

**- అడ్వకేట్ పిట్ట శ్రీనివాస్ రెడ్డి**



**తెలంగాణ వీణ/ఉప్పల్:** కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రం,గత ప్రభుత్వం చేసిన ఏడు కోట్ల లక్షల అప్పుల వలన రాష్ట్ర ప్రభుత్వంలో నిధులు తగినంత గా లేనందు వలన, నూతన హైకోర్టు భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించి ప్రజల కోసం ప్రజల తరఫున సకల సదుపాయాలు సౌకర్యాల ఏర్పాటుతో నూతన హైకోర్టు నిర్మాణం చేపట్టడానికి నిధులు 100 కోట్లు రూపాయలు మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని కేంద్ర నిధులతో నిర్మాణం చేపట్టాలని హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి వినతి పత్రం పంపారు, హైకోర్టు నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టిన హైకోర్టు చీఫ్ జస్టిస్ కి 100 ఎకరాల స్థలం హైకోర్టు నిర్మాణానికి మంజూరు చేసి జీవో విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సహకరించిన రాష్ట్ర మంత్రులు కోమటి రెడ్డి వెంకట రెడ్డి,దుద్దిల్ల శ్రీధర్ బాబు లకు పిట్టా శ్రీనివాసరెడ్డి ధన్య వాదాలు తెలియజేశారు.

## భారతరత్న డా. బి.ఆర్. అంభేద్కర్ భావజాలంపై వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు...

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** జన్ భాగీధారి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులకు భారతరత్న డా. బి.ఆర్. అంభేద్కర్ బావజాలంపై విద్యార్థినీ విద్యార్దులకు వివిధ పోటీలు నిర్వహించినట్లు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ రీజనల్ ఇన్పెక్టింగ్ ఆఫీసర్ (ఆర్ఐఓ) కె. చంద్రశేఖరరావు తెలిపారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు మేరకు శనివారం ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారతరత్న డా. బి.ఆర్. అంభేద్కర్ భావజాలంపై వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్విహించామన్నారు. ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ జూనియర్ కళాశాలల నుండి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన పోటిల్లో గోపాలపురం అంభేద్కర్ గురుకుల పాఠశాలకు చెందీన విద్యార్థినీ కె. కృష్ణవేణి ప్రధమ బహుమతి, ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ పి.ఎన్. భానుజా ద్వితీయ బహుమతి, గోపాలపురం అంభేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన జి. శరణ్య తృతీయ బహుమతి పొందారు. వక్తృత్వ పోటీల్లో వై. జెస్సిక, జి. హారిక, డి. వసంతి ప్రదమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు. చిత్రలేఖ నంలో ఈ. భరతి, పి. దీపిక, జి. ప్రవల్లిక ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు. క్విజ్ పోటీల్లో జి.ఎస్.ఎస్. నితీష్ బృందం, కె. వైష్ణవి బృందం, కెడి కుమార్ బృందం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు.ఆర్ఐఓ కె. చంద్రశేఖరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.ఎం. ధనుంజయరావు, ఇతర కాలేజీ సిబ్బంది పర్యవేక్షించారు.

## మూసీ అందాలకు ముందడుగు

**- సబర్మతి, యమున రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులను అధ్యయనం చేసిన ఆమ్రపాలి**

**- నమామి గంగ ప్రాజెక్ట్ డిజి అశోక్ కుమార్‌తో భేటి.. పలు విషయాలపై చర్చ**

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** గ్రేటర్‌లో ప్రవహించే మూసినదికి కొత్త అందాలు తీసుకొచ్చేందుకు ముందడుగు పడుతుంది. సిఎం రేవంత్ రెడ్డి ఇటీవల మూసి రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ పై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆయన ఆదేశాల మేరకు మూసి రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండి ఆమ్రపాలి ఆధ్వర్యంలో అధికారుల బృందం ఈనెల 3వ తేదీన గుజరాత్‌లోని అహ్మదాబాద్ సబర్మతి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు, 6వ తేదీన యమునా రివర్‌ను సందర్శించి అక్కడి ఉన్నతాధికారులతో సమావేశమై అధ్యయనం చేశారు.



## అటాసముగా ధనుర్మాసం ఉత్సవాలు

**తెలంగాణ వీణ/ద్వారకా తిరుమల:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఉదయ దేవేరులతో కలిసి వాహనంపై శనివారం పురవీధుల్లో అట్టహాసంగా ఊరేగారు.ధనుర్మాస ఉత్సవాలు పురస్కరించుకొని జరిగిన ఈ సేవ భక్తులకు నేత్రపర్వంమైంది. ముందుగా ఆలయంలో వాహనంపై స్వామి అమ్మవార్లు గోదా దేవి ఉత్సవమూర్తులను నుంచి ఆలయ అర్చకులు ప్రత్యేక అలం కారాలు చేశారు.ఆ తర్వాత హారతులు సమర్పించి, భక్తుల గోవిందనామ స్మరణలు, మేళతాళాలు,మంగళ వాయిద్యాల, అశ్వము, గజసేవల నడుమ ఆలయ ప్రధాన గోపురము మీదుగా శ్రీవారి వాహనం తిరువీధులకు పయన మైంది. అనంతరం స్థానిక ధనుర్మాసం మండపంలో శ్రీవారు అమ్మవార్లను ఉంచి అర్చకులు ప్రత్యేక పూజలు జరిపారు.ఆ తర్వాత భక్తజనులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

## క్యాలెండర్‌ని ఆవిష్కరించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్



**తెలంగాణ వీణ/ఉప్పల్:** నూతన సంవత్సర సందర్భంగా నవ తెలంగాణ దినపత్రిక క్యాలెండర్‌ను చిలుకనగర్ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నవతెలంగాణ విలేఖరి శేఖర్, సర్క్యులేషన్ ఇంచార్జ్ భూపాల్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, కళ్యాణ్ పూరి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వికాస్, నాయకులు మల్లేష్,బాలు శ్యామ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులు ఖజానాలో సర్టిఫికెట్స్ ఇవ్వాలి

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** ఏలూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ ను 29 ఫిబ్రవరి 2024 లోపు స్థానిక ఖజానా కార్యాలయాలలో లైఫ్ సర్టిఫికెట్లు (పెన్షనర్స్ వెరిఫికేషన్ వార్షిక సర్టిఫికెట్లు ) సమర్పించాలని జిల్లా ఖజానా మరియు లెక్కల శాఖ అధికారి టి. కృష్ణ తెలిపారు. ఈ జీవన ప్రమాణ పత్రాలు స్థానిక పోస్ట్ ఆఫీసులలోను దగ్గరలోఉన్న నెట్ సెంటర్ లలో గాని వేయవచ్చు. ఏలూరు కలెక్టరేటులోని జిల్లా ట్రెజరీ లోకూడా ఈ సదుపాయము అందుబాటులో ఉన్నదని అన్నారు. పింఛనుదారులకు మెరుగయిన సేవలు అందించాలనే ఉద్దేశముతో ప్రభుత్వము ఆన్లైన్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు స్వీకరణక సరళమైన విధానములో ప్రారంభించారని పెన్షనర్స్ తమ నివాసానికి సమీపములోని భీమడోలు ట్రెజరి, చింతలపూడి ట్రెజరి, ఏలూరు ట్రెజరి, జంగారెడ్డి గూడెం ట్రెజరి, పోలవరం ట్రెజరి, కుక్కు నూరు ట్రెజరి, కైకలూరు ట్రెజరి, నూజివీడు ట్రెజరి కార్యాలయాలలో, పోస్ట్ ఆఫీసులలో, నెట్ సెంటర్లలో, జిల్లా ట్రెజరి కార్యాలయములో ఎక్కడైనా ఈ జీవన ప్రమాణ పత్రాలు సమర్పించ వచ్చని టి. కృష్ణ గారు తెలియచేసారు. ఫ్యామిలి పెన్షనర్స్ లైఫ్ సర్టిఫి.కెట్లు తోపాటుగా నాన్ ఎంప్లాయిమెంట్ సర్టిఫికెట్లు, నాన్ రీ మ్యారేజ్ సర్టిఫికెట్లు సమర్పించాలని కోరారు. పెన్షనర్స్ కు సౌకర్యము నిమిత్తము ఉప ఖజానా కార్యాలయాలలో అసౌకర్యము కలగకుం డా అన్ని ఏర్పాట్లు చేసామని తెలియచేసారు. పెన్షనర్స్ ఈ సదుపాయాలను నివియోగి ంచుకొని సకాలము లో లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలని జిల్లా ఖజానా మరియు లెక్కల శాఖ అధికారి టి.కృష్ణ తెలిపారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు కల్చరల్ ప్రోగ్రామ్స్

**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు ఆస్ట్రేలియా లో భరతనాట్యం నృత్యం నేర్చుకుంటూ ఇక్కడ మన ఉప్పల్ శిల్పారామం లో ప్రదర్శించటానికి విచ్చేసిన కళాకారిణి కుమారి సిమ్రాన్ ఉదయగిరి చక్కని నృత్య ప్రదర్శన తో అలరించింది. నృత్య సంస్కార గురువర్యులు సాయి లహరి ప్రియా శిష్య బృందం మూషిక వాహన, కౌతం, దశావతార శబ్దం, శ్రీ విఘ్న రాజాం భజే, ముద్దుగరే యశోద, కోలాటం, సీతాద్రి శిఖరాన మొదలైన అంశాలను సుష్మ, రశ్మిత, లక్షిత, దేదీప్య, సునీక్ష, నిత్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ముఖ్య అతిధులుగా నాట్య గురువులు శ్రీమతి పద్మకల్యాణ్, శ్రీమతి తాను ప్రీత్ కౌర్ ప్రిన్సిపాల్ విచ్చేసి కళాకారులను సత్కరించారు.



# కొత్తగూడెం అభివృద్ధి జరగాలి

**- అందుకు ఓ బృహత్ప్రణాళిక రూపొందించాలి**

**- వ్యాపారులు ఎమ్మెల్యే కూనంనేనిని కలిసి వినతి**



తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:కొత్తగూడెం పట్టణంలో ప్రశ్నార్థకంగా మారుతున్న స్థానిక వ్యాపారుల మనుగడ కోసం ఓ బృహత్తర ప్రణాళిక రూపొందించాలని కొత్తగూడెం పట్టణ "చిరు వ్యాపారులు వ్యాపార సంఘాల" కన్వీనర్ మొరిశెట్టి భవాని ప్రసాద్, తాటిపల్లి శంకర్ బాబు ఆధ్వర్యంలో పలువురు వ్యాపారులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది.వారు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు, ఆన్లైన్ వ్యాపారాల వల్ల కొత్తగూడెం పట్టణంలో స్థానిక వ్యాపారులు, చిరు వ్యాపారుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు. కొత్తగూడెం భవిష్యత్తు బాగుండాలంటే కొత్తగూడెం పట్టణ సుందరీకరణ చేపట్టడంతో పాటు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఉన్న ఖాళీ స్థలంలో వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేయాలని కోరారు.

### రద్దు అయిన రైళ్ళను పునరుద్ధరించాలి..

కొత్తగూడెం నుంచి హైదరాబాద్‌కు రాకపోకల సాగించే వారికోసం గతంలో రద్దు అయిన రైళ్లను పునరుద్ధరించి కొత్తగా మరో రెండు రైళ్లు నడిచే విధంగా చూడాలని కోరారు. సింగరేణి స్థలాల్లో ఉన్న నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగూడెం పట్టణంలో ఉన్న నాలుగు ప్రధాన రహదారులను డబుల్ లైన్ రోడ్లుగా మార్చి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. కూరగాయల మార్కెట్, ఫ్రూట్స్ అండ్ ఫ్లవర్స్ మార్కెట్ లను మరింత అభివృద్ధి చేయడంతో పాటు ఫుడ్ కోర్ట్ ను ఏర్పాటు చేయాలని చేయాలని కోరారు.

### ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలి..

ఇండస్ట్రియల్ పార్క్ ఐటి హబ్ ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.శిథిలావస్థకు చేరిన సింగరేణి సంస్థకు చెందిన కాంప్లెక్స్ ల స్థానంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ లను నిర్మించాలని కోరారు. తద్వారా కొత్తగూడెంలో వ్యాపారాలు విస్తరించేందుకు, పట్టణం మరింత అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి కొత్తగూడెం పట్టణ అభివృద్ధికి ఓ బృహత్ప్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యే కూనంనేనిని కోరారు. అనంతరం ఆయన్ను ఘనంగా సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే కూనంనేనిని కలిసిన వారిలో కొత్తగూడెం స్థానిక వ్యాపార సంఘం సభ్యులు అబీద్, పల్లపోతు శ్రీనివాసు(వాసు)గునిపాటి ఆనంద్, మొరిశెట్టి నరసింహారావు, హన్స్ రాజ్ జకోటియా, అనూప్ ఖండేల్వాల్, మొరిశెట్టి అనీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# పేదల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకే ప్రజాపాలన గ్రామసభలు

**- పారదర్శకంగా గ్యారెంటీ పథకాలు అందిస్తాం**

**- పెనగడప ప్రజాపాలన గ్రామసభలో ఎమ్మెల్యే కూనంనేని**





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కొత్త ప్రభుత్వం సరికొత్తగా ప్రవేశపెట్టన గ్యారంటీ పథకాలు పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతాయని వారి స్థితిగతులు మారేందుకు దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం చుంచుపల్లి మండల పరిధిలోని పెనగడప గ్రామపంచాయతి ప్రజలకోసం ఏర్పాటు చేసిన గ్రామసభ, ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ప్రజలనుంచి దరఖాస్తులు స్వీకరించి అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడారు. ప్రతి దరఖాస్తు విలువైదని, ఎంతో ఆశతో ప్రజలు చేసిన ధరఖాస్తులని నిర్లక్ష్యం చేయకుండా డేటాబేసులో నమోదు చేయాలనీ సూచించారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎలాంటి వివక్షత ఉండబోదని, పథకాల పంపిణి పారదర్శకంగా ఉంటుందని స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామసభలు ఉత్సహపూరిత వాతావరణంలో జరుగుతున్నాయని, స్వీకరణ కార్యక్రమం తుదిదశకు చేరుకుందని అన్నారు. సభలను విజయవంతంగా నిర్వహించిన అధికార యంత్రంగానికి, సహకరించిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. అనివార్యపరిస్థితిలో దరఖాస్తు చేసుకేలేని పేదలకు తొలివిడతలో అవకాశం ఇచ్చేవిధంగా ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. సభలో అగ్రికల్చరల్ ఏవో రాజేశ్వరి, గ్రామ కార్యదర్శి హనుమంతు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, ఎంపీటీసీ అచ్చ నాగమణి, ఉప సర్పంచ్ కట్ట సంతోష్, స్థానికులు నీడల సుధాకర్, మన్నే వీరభద్రరావు, కట్ట ఉదయ్, ఏ.వెంకన్న, రాము, శ్రీకాంత్, దాసరి సన్నీ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దత్తత పిల్లలకు ఉజ్వల భవిష్యత్ ఇవ్వాలి



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** పిల్లలను దత్తత తీసుకున్నవారు వారికి ఉజ్వల భవిష్యత్తు తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సూచించారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఇద్దరు పిల్లలను రెండు కుటుంబాలకు దత్తత అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ దత్తతదారులు తాము దత్తత తీసుకున్న పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అందించడంతో పాటు, వారిని ప్రేమ, ఆప్యాయతతో పెంచాలన్నారు. సదరు పిల్లల బాగోగులను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉండాలన్నారు. ఈ సందర్భంగా పిల్లలను కలెక్టర్ ఎత్తుకుని ప్రేమగా ముద్దాడారు. బేబీ మౌనిక 5 నెలల వయస్సు గల పాపను తిరుపతి, ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన దత్తత అర్జీదారులు శ్రీ రామ సుబ్బారాయుడు మరియు చంద్రకళ లకు దత్తత అందజేశారు. దత్తత అర్జీ దారులు 2019 సం. లో ఆడ పాప కొరకు దరఖాస్తు చేసుకున్నారు. శ్రీ రామ సుబ్బారాయుడు %ూఎ×మీా% నందు సుపరింటెండెంట్ గా పనిచేస్తున్నారు చంద్రకళ %ూజణూూ% గా పని చేస్తున్నారు. మరో పాప బేబీ చంద్రిక 4 నెలల వయస్సు గల పాపను మహారాష్ట్రకు చెందిన దత్తత అర్జీదారులు శ్రీనివాస్ దేశముఖ్, అశ్వని దేశముఖ్ అను వారికి దత్తత అందజేశారు. దత్తత అర్జీ దారులు 2020సం. లో ఆడ పాపా కొరకు దరఖాస్తు చేసుకున్నారు. శ్రీనివాస్ దేశముఖ్ బ్యాంకు ఏజెంట్ గ పనిచేస్తున్నారు అశ్వని దేశముఖ్ గృహిణిగా వున్నారు. ఈ సందర్భంగా దత్తత ధ్రువపత్రాలను అయ్యా దంపతులకు కలెక్టర్ అందజేశారు. డి.సి.పి.ఓ. సిహెచ్. సూర్య చక్ర వేణి, బాలల రక్షణాధికారి ఆర్. రాజేష్, అవుట్ రీచ్ వర్కర్ భార్గవి పాల్గొన్నారు.

# కలెక్టరుకు శుభాకాంక్షలు తెలిపిన కూనంనేని



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషాలు జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందించి జన్మదిన శుబాకాంక్షలతోపాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు ప్రజాపాలన గ్రామసభలు విజయవంతంగా నిర్వహించడంపట్ల అభినందనలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంతోపాటు జిల్లాలోని పలు సమస్యలు అంశాలపై చర్చించారు. ఇటీవల పేదలకు పంపిణి చేసిన ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిర్వాసితులకు కేటాయించిన స్థలాల కేటాయింపు ప్రక్రియ త్వరిత గతిన పూర్తిచేసి లబ్దిదారులకు అందించాలని కోరారు. పెండింగులో వున్న ఆర్ఆర్ ప్యాకేజీలు అందించాలని, ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తిచేసే విదంగా చర్యలు చేపట్టాలని కూనంనేని కోరారు.



## సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి సన్మానం



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు తమ సమస్యలను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి వినతిపత్రం రూపంలో అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారి సమస్యలను కూడా వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌నీ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ ,మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ,నాయకులు, కార్యకర్తలు, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

### నాగలింగం శర్మను సన్మానించిన

## ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** మేడ్చల్ జిల్లా కీసరగుట్టలోని శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామిని మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయ కమిటీ చైర్మన్‌గా నియమితులైన తటాకం నాగలింగం శర్మను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ చైర్మన్ వెంకటేష్ శర్మ, నల్ల వెంకట్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి,అంజనేలు, జంగయ్య,సత్యనారాయణ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి





**తెలంగాణ వీణ/ఉప్పల్:** పీర్జాదిగూడలోని ముత్తుట్ ఫిన్ కార్ప్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం, శ్రీ చైతన్య స్కూల్ లో ఫుడ్ ఫెస్ట్ యూరో కిడ్స్ ప్రీ స్కూల్ అన్యువల్ డే వంటి పలు కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, అనంతరం నూతనంగా కీసరగుంట దేవాలయ కమిటీ చైర్మన్గా భాధవి బాధ్యతలు చేపట్టి నాగలింగం శర్మను కలిసి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసి సన్మానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఫిర్యాదు కూడా మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు తటాకం అభిలాష్ పాల్గొన్నారు.ం

## నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణ

**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఘట్కేసర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తేదీ 8న ఉదయం 10:30 గంటలకు ఘట్కేసర్ మండల ఎంపీపీ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ నిరుద్యోగ యువతీ-యువకులకు ఉచిత శిక్షణ -హస్టల్ - భోజన వసతి తో పాటు ఉద్యోగం కల్పించబడును. భారత ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం ద్వార నిర్వహింపబడే దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన ఉపాధి అధారిత సాంకేతిక శిక్షణా కార్యక్రమాలకు అర్హత, ఆసక్తిగల గ్రామీణ ప్రాంత అభ్యర్థుల నుండి ధరఖాస్తులు స్వీకరించబడతాయి కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మీడియా ద్వారా తెలియజేశారు.



### ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో

## సంక్రాంతి ముగ్గుల పోటీలు

- సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్





**తెలంగాణ వీణ/ఉప్పల్ :** శనివారం మీర్పేట్ హెచ్‌బి కాలనీ డివిజన్ తిరుమలనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు మరియు సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ ముగ్గుల పోటీల్లో విద్యర్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులతో పాటు పాల్గొన్న అందరి విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశామని అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతో పాటు ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారి ప్రతిభను గుర్తించడమే కాకుండా వారి అభివృద్ధికి ఎంతో ఉపయోగంగా ఉంటుందనీ, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాకేష్, అనితరాణి, అరుణాదేవి, గాయత్రి, సరిత, హరిష్చంద్ సిబ్బందితో పాటు స్థానిక నాయకులు గడియారం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ బన్నాల



**తెలంగాణ వీణ/ఉప్పల్:** అధికారులు సమన్వయంతో పనిచేయాలి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్లోని కళ్యాణపురి సీతారామ కాలనీలో జిహెచ్ఎంసి వాటర్ వర్క్ అధికారులతో విస్తృతంగ పర్యటించడం జరిగింది. నూతనంగా వేయించిన మంచినీటి పైప్ లైన్ తో దెబ్బతిన్న సీసీ రోడ్లను పర్యవేక్షించడం జరిగింది. కాలనీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కార్పొరేటర్ కి పలు చౌరస్తాలలో జంక్షన్లు ఏర్పాటు జాప్యం జరుగుతుందని, మంచినీటి పైపుల నిర్మాణంతో బాగా దెబ్బతిన్న సిసి రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేయించాలని నూతన సిసి రోడ్లు వేయించాల్సిందిగా కార్పొరేటర్ ని కోరడం జరిగింది. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ తో మాట్లాడి వెంటనే జంక్షన్లు ఏర్పాటు చేయాల్సిందిగా జలమండలి ఏ ఈ అసిఫ్ అలీ ని ఆదేశించడం జరిగింది, అదేవిధంగా జిహెచ్ఎంసి ఏఈ రాజకుమార్ కి నూతన సిసి రోడ్లకు ప్రతిపాదనలు వెంటనే తయారు చేయాల్సిందిగా ఆదేశించడం జరిగింది. కాలనీలో నూతన పైప్ లైన్ వేయించినందుకు కళ్యాణ్ పూరి సీతారామ కాలనీ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ కి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ ఈ రాజ్ కుమార్, జలమండలి ఏఈ ఆసిఫ్ అలీ, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ కళ్యాణ్పురి అధ్యక్ష కార్యదర్శులు, శివరామరాజు, వికాస్, శశి, ఎం కె కె పిళ్లై ,రామ్ కోటి, ప్రేమ్ రాజ్, మాసూమ్, సీతారామ కాలనీ శ్రీనివాస్ రెడ్డి, దశరథ్,టిఆర్ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఎదుల కొండలరెడ్డి ప్రధాన కార్యదర్శి కోకుండా జగన్, రామాంజనేయులు, నరేష్ గౌడ్,,శ్యామ్, బాలు, మొదలగువారు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన "ప్రజా పాలన"కార్యక్రమం

**తెలంగాణ వీణ/ఉప్పల్:** "ప్రజా సంక్షేమమే"కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యం,కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుంది. పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,తుంగతుర్తి రవి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాలకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ప్రజాపాలన కార్యక్రమం చివరి రోజు వివిధ డివిజన్లలో సందర్శించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని,ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తుందని,అభయ హస్తం ఆరు గారంటీ పథకాలైన మహాలక్ష్మి,గృహజ్యోతి,రైతు భరోసా, యువ వికాసం,చేయూత,ఇందిరమ్మ ఇండ్లు100 రోజుల లోపు అమలు చేసి తీరుతుందని అన్నారు.పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో అన్ని డివిజన్లలో ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారని,త్వరలో అర్హులందరికీ పథకాలు అమలవుతాయని అన్నారు.ఈ సందర్భంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎనిమిది రోజులపాటు విజయవంతంగా నిర్వహించిన మున్సిపల్ అధికారులకు పోలీస్ సిబ్బందికి తుంగతుర్తి రవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## మల్కాజిగిరి డీసీపీగా పద్మజ..



రాచకొండ పోలీసు కమిషనరేట్ మల్కాజిగిరి జోన్ డీసీపీగా పద్మజ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో కూకట్ పల్లి డివిజన్ ఓఎస్డీగా, బాలానగర్ జోన్ డీసీపీగా సమర్థవంతంగా విధులు నిర్వహించారు.

## శ్రీ చైతన్య స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్, హెూమియోపతి హెల్త్ క్యాంప్, అయోధ్య రాముల వారి అక్షంతల పంపిణీ







**తెలంగాణ వీణ/ఉప్పల్:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ లోని శ్రీ చైతన్య స్కూల్లో కార్పొరేటర్ బొడిగ స్వాతి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం, మన ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ హెూమియోపతి హెల్త్ క్యాంపు, శ్రీ అయోధ్య రాములవారి అక్షింతల పంపిణీ కార్యక్రమములు జరిగినవి కార్యక్రమాలకు పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట రెడ్డి, కార్పొరేటర్లు హరిశంకర్ రెడ్డి శారద ఈశ్వర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గున్నాల అశోక్ రెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పీసర్ల సత్తిరెడ్డి రాంనగర్ కాలనీ అధ్యక్షులు బద్దం అంజిరెడ్డి, మర్రి జంగారెడ్డి, రాఘవేంద్ర కాలని ప్రెసిడెంట్ రామచందర్ భవాని కాలనీ సెక్రటరీ గోపాల్,మల్లికార్జున ఫేస్ టు ప్రెసిడెంట్ శేషు బాబు మల్లికార్జున పేస్ టు కాలనీ వాసులు, బి ఎస్ కే జి యువసేన నాయకులు 5వ డివిజన్ ప్రజలు, నాయకులు కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందని బొడిగె స్వాతి కృష్ణ గౌడ్5వ డివిజన్ కార్పొరేటర్ తెలిపారు.

## రాచకొండ సిపిని కలిసిన కాంగ్రెస్ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి




**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి రాచకొండ సిపి సుధీర్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిశారు.రాచకొండ సిపిగా సుధీర్ బాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా పరమేశ్వర్ రెడ్డి శనివారం కలవడం జరిగింది.

## జ్యోతి రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం..



**తెలంగాణ వీణ/దెందులూరు:** పెదవేగి మండలం, వంగూరు, లక్ష్మీపురం గ్రామంలో జనవరి 7 ఆదివారం రోజున జ్యోతి రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని ఫాదర్ జ్యోతి రాజు తెలిపారు. వంగూరు, లక్ష్మీపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఈ మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, డెంగ్యూ, డిపి, షుగర్, థైరాడ్, విష జ్వరాలు, కీళ్లవాతలు, కీళ్ల నొప్పులు, ఉబ్బసం, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులకు ఉచితంగా వైద్యం అందుబాటులో ఉంటుందన్నారు. అన్ని రకాల రక్త పరీక్షలు కూడా ఉచితంగా చేసి మందులు కూడా ఇవ్వబడునని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో నిష్ణాతులైన వైద్య బృందంతో జరుపబడని అన్ని రకాల వ్యాధులకు ఉచిత వైద్య సలహాలు కూడా ఇవ్వబడతాయన్నారు.

## జర్నలిస్ట్ లపై దాడి చేసిన

# వారిని కఠినంగా శిక్షించాలి

### - ఏజెన్సీ నేతకాని సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని



**తెలంగాణ వీణ/ములుగు:** నర్సంపేట నియోజకవర్గంలో మన దునియా తెలుగు దిన పత్రిక విలేకరి పై దొంగ నోట్ల ముఠా వాళ్ళు దాడి చేయడం హేయమైన చర్య అని, వాళ్ళను కఠినంగా శిక్షించాలని ఏజెన్సీ నేతకాని కుల హక్కుల పోరాట సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు తమ వార్తతో తెలియజేస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పనిచేస్తున్న జర్నలిస్ట్ లపై దాడులు చేసిన వారిని వదిలిపెట్టకుడదనీ అన్నారు. ఎండ అనకు వాన అనక చలి అనక రాత్రి పగలు అనే తేడా లేకుండా తమ వార్తలతో సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తున్నా జర్నలిస్ట్ లకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల్లో ఒకడిగా ఉంటూ ప్రజల సమస్యలను, కష్టాలను తెలుసుకొని సమస్యల పరంగా ఏ శాఖ కు సంబంధించిన సమస్య అయితే ఆ శాఖ అధికారులకు తెలియజేస్తూ, ప్రజల సమస్యలు తీరేలా తమ వంతు బాధ్యతలు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు సరైన రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## శ్రీవారి మహానివేదనశాలకు

## వంట సామాగ్రి అందజేత



**తెలంగాణ వీణ/ద్వారకా తిరుమల:** చిన్న వెంకన్న ఆలయ మహా నివేదన శాలకు అవసరమైన వంట సామాగ్రిని ఏలూరు కి చెందిన అంబికా దర్బార్ భక్తి వారు కానుకగా అందించారు. వాటి విలువ సుమారు రెండు లక్షల రూపాయలు ఉంటుందని ఆలయ వర్గాలు తెలిపాయి.వారికి ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు స్వామివారి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి బాండ్ పత్రాలను,స్వామివారిప్రసాదాలను అందించి అభినందించారు.



# ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ఐనవోలు మండల వనమాల కనపర్తి గ్రామం నందు ప్రజాపాలన అభయా హస్తం గ్యారెంటీ దరఖాస్తుల స్వీకరణ ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి వారికి అన్ని విధాలుగా ప్రజలకు సలహాలు సూచనలు ఇస్తూ దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను వారు సూచించారు ప్రజలందరూ ఆగం కాకండి ఇది నిరంతర ప్రక్రియ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవసరం అయితే ఇంకా కొన్ని రోజులు పెంచుకుందామని అని వారు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి పాఠశాల వసతుల గురించి అడిగి తెలుసుకుని పరిష్కార దిశగా ముందుకు తీసుకొని వెళ్తామని తెలియజేస్తూ విద్యార్థి విద్యార్థినీలకు బుక్స్ పెన్సిళ్లు పంపిణీ చేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ శాఖ అధ్యక్షుడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక సర్పంచ్ ఎంపిటిసి జెడ్పీటీసీ స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో ఏఈ డిఈ అంగన్వాడి ఆర్పీలు ఆశా కార్యకర్తలు స్కూల్ హెడ్ మాస్టర్ టీచర్స్ తో నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రోహిత్ రాజు






**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన ఎస్పీగా బి.రోహిత్ రాజు బాధ్యతలు చేపట్టారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న రోహిత్ రాజు ఎస్పీ డాక్టర్ డా.వినీత్.జి నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు నూతన ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. 2018 బ్యాచ్ నకు చెందిన అధికారి రోహిత్ రాజు ప్రస్తుతం హైద్రాబాద్ సిటీ సౌత్ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ)గా విధులు నిర్వర్తిస్తూ భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీగా బదిలీ అయ్యారు. గతంలో భద్రాచలం ఏఎస్పీగా పని చేస్తూ పదోన్నతిపై గ్రేహౌండ్స్ ఎస్పీగా బదిలీ అయ్యారు. 2023 నవంబర్ నెలలో సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా బదిలీ అయ్యారు. ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీగా రోహిత్ రాజ్ బాధ్యతలు స్వీకరించారు.

# మున్సిపల్ కార్మికుల డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలి

### - జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు డిమాండ్

**తెలంగాణ వీణ/ఏలూరు ప్రతినిధి :** ఎన్నికల సమయంలో జగన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె, ఆందోళన కార్యక్రమాలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి, ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు తెలిపారు. ఏలూరు కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఏఐటియుసి, సిఐటియు వేరువేరుగా ఏర్పాటు చేసిన ఆందోళన శిబిరాలను శనివారం రెడ్డి అప్పలనాయుడు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కార్మికులు చేస్తున్న సమ్మెను పోలీసులు, పోటీ కార్మికులతో విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తానని, సమాన పనికి సమాన వేతనం ఇస్తానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పడం ఆయన నైజాన్ని బయటపెట్టిందన్నారు. చాలీచాలని వేతనంతో పనిచేస్తున్న కార్మికులు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో పస్తువులు ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. హామీలు అమలు చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మంత్రులకు అనేకసార్లు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో కార్మికులు సమ్మెబాట పట్టాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను సీఎం జగన్ రెడ్డి విచ్ఛిన్నం చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్టు ఔర్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్డ్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఆప్కాస్ బానిస వ్యవస్థ నుండి కాపాడాలని రెడ్డి అప్పలనాయుడు సీఎం జగన్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఒబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్త, అల్లు సాయి చరణ్, బొత్స మధు, బొండా రాము, ఎట్రించి ధర్మేంద్ర, రెడ్డి గౌరీ శంకర్, కందుకూరి ఈశ్వరయ్య, నూకల సాయి ప్రసాద్, బుద్ధ నాగేశ్వరావు, వల్లూరి వంశీ, వేముల బాలు, బెజవాడ నాగభూషణం, చిత్తిరి శివ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన నిరంతర ప్రక్రియ

### - పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి




**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** ఆత్మకూర్ మండలం హౌజ్ బుజుర్గ కామారం గ్రామాలలో శనివారం నిర్వహించిన ప్రజాపాలన చివర రోజు సందర్భంగా జరిగిన గ్రామసభలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఆయా గ్రామాలలో ప్రజా పాలన లబ్ధిదారులకు దరఖాస్తులు అందజేస్తున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే గా గెలిసి మొదటి సారిగా గ్రామాలకు వచ్చిన రేవూరి ప్రకాశ్ రెడ్డి ని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్ప గుచ్చాలు అందించి శాలువాలు కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి 6 గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నామన్నారు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వం వచ్చిందని, ఆరు గ్యారెంటీలలో భాగంగా మహాలక్ష్మి రైతు భరోసా గృహ జ్యోతి చేయూత ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు.గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన సభలో దరఖాస్తులు సమర్పించలేని వారు చివరి రోజైన శనివారం వరకు తమ దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని తెలిపారు అర్హత గల ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునేలా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ వర్తింపజేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని పథకాల అమలుపై ప్రతిపక్షాలు చెప్పే మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే ఆరోగ్యశ్రీ రూ 10 లక్షలకు పెంపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశామని మిగతా పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులున్నా అధికారులు పరిష్కరించాలని సూచించారు.

# మహిళలు వృత్తి విద్యా కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

### - ఆర్థికంగా ఎదిగి స్థిరపడాలి - జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య






**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** సింగరేణి కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో శనివారం సింగరేణి ఉన్నత పాఠశాల యందు సింగరేణి ఎంసి క్వార్టర్స్ నందు నిర్వహించబోయే ఉచిత బ్యూటీషియన్ కొత్తగూడెం పరిసర ప్రాంత మహిళలకు ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణా తరగతులను జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య ముఖ్యఅతిథిగా హాజరైన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగ కుటుంబ మహిళలు పరిసర ప్రాంత మహిళలు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వృత్తి విద్యా కోర్సులను సక్రమంగా ఉపయోగించుకొని క్రమం తప్పకుండా హాజరై కోర్సు పూర్తి చేసి మంచి శిక్షణ పొంది వృద్ధిలోకి రావాలని కోరారు. ఇందులో భాగంగా సింగరేణి ఎంసి క్వార్టర్స్ నందు నిర్వహించబోయే ఉచిత బ్యూటీషియన్ కొత్తగూడెం పరిసర ప్రాంత మహిళలకు సింగరేణి ఉన్నత పాఠశాల నందు నిర్వహించే ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ క్లాసులను ప్రారంభించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమా న్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని వృత్తి విద్యా కోర్సులు చాలా విలువైనవని శ్రద్ధగా నేర్చుకోవాలని కోరారు. ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, సేవా కొ ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవాసెక్రెటరీ మునిలా, సేవా కో-ఆర్డినేటర్లు, సుజాత, దీప, స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షకురాలు ఎన్.పారిజాత, శిక్షకులు ఫర్జానా సేవా సభ్యులు పాల్గొన్నారు.

## పది రోజులకే 'పొలిటికల్ గ్రౌండ్'

# వీడిన రాయుడు



భారత క్రికెట్‌లో తనదైన ముద్ర వేయడానికి సుదీర్ఘ కాలం వేచి చూసి ఆఖరికి 'ఏదో అలా వచ్చి వెళ్లిన' క్రికెటర్‌గా మిగిలిపోయిన తెలుగు క్రికెటర్ అంబటి రాయుడు సెకండ్ ఇన్నింగ్స్ కూడా ఒడిదొడుకులతోనే మొదలైనట్టుంది. కొంతకాలంగా 'ప్రజలకు సేవ' చేయాలనే ఆలోచనతో రాజకీయాల్లోకి వస్తున్నానంటూ 'ఇండైరక్ట్ హింట్స్' ఇచ్చి ఎట్టకేలకు గత నెల 28న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న రాయుడు.. పది రోజుల్లోనే మనసు మార్చుకున్నాడు. రాజకీయాల నుంచి కొద్దిరోజులు విరామం తీసుకుంటున్నానని శనివారం ట్విటర్ (ఎక్స్) వేదికగా సంచలన ప్రకటన చేశాడు. పదిరోజులకే రాజకీయాలకు దూరంగా ఉండాలన్నంత ఆయన చేసిన 'సేవ' ఏంటి..? క్రికెట్ గ్రౌండ్‌లో ఎన్నో ఎదురుదెబ్బలు తిన్న రాయుడుకు పొలిటికల్ గ్రౌండ్‌లో కూడా 'అంత వీజీ కాదు' అన్న తత్వం బోధపడిందా..? రాయుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎందుకు వీడాడు..?

### గ్రౌండ్ వర్క్ చేసినా..

గతేడాది ఐపీఎల్ ముగిసిన వెంటనే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన రాయుడు.. సుమారు రెండేండ్లుగా 'అనధికారిక రాజకీయ కార్యక్రమాల'లో చురుగ్గా పాల్గొంటున్నాడు. గుంటూరులోని తన సొంత నియోజకవర్గమైన పొన్నూరులో పలు సేవా కార్యక్రమాలలో పాలుపంచుకున్నాడు. జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలకు పబ్లిక్‌గానే మద్దతు ప్రకటించాడు. దీంతో రాయుడు వైఎస్సార్‌సీపీలో చేరడం పక్కా అని.. పొన్నూరు నియోజకవర్గం నుంచి గానీ లేదంటే గుంటూరు పార్లమెంట్ నుంచి గానీ అతడు బరిలోకి దిగే అవకాశముందని గుసగుసలు వినిపించాయి. ఆ మేరకు వైఎస్సార్‌సీపీ అధిష్టానం కూడా రాయుడుకు 'గ్రీన్ సిగ్నల్' ఇచ్చిందని, అందుకే అతడు గ్రౌండ్ వర్క్ కూడా చేసుకుంటున్నట్టు వార్తలు వెలువడ్డాయి. 'కుల సమీకరణాలకు' పెట్టింది పేరైన ఆంధ్రా రాజకీయాల్లో ప్రభావశక్తిగా ఉన్న కాపు కులానికి చెందిన రాయుడు చేరికతో అటు పార్టీతో పాటు వ్యక్తిగతంగా రాయుడుకూ కలిసొస్తుందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయపడ్డారు. రాయుడు వైఎస్సార్‌సీపీలో జాయిన్ కాగానే పొన్నూరు టికెట్ కన్ఫమ్ అయిందని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరిగింది.

## జాతీయ పోటీల్లో గోల్డ్ మెడల్.. ప్యారిస్ ఒలింపిక్స్‌పై గురిపెట్టిన దీప




భారత స్టార్ జిమ్నాస్ట్ దీపా కర్మాకర్ ప్రతిష్ఠాత్మక సీనియర్ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ నేషనల్ చాంపియన్‌షిప్స్ పోటీల్లో సత్తా చాటింది. అన్ని అగ్రస్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. ఎనిమిదేండ్ల విరామం తర్వాత ఈ పోటీల్లో బరిలోకి దిగిన దీప ఆల్‌రౌండ్ ప్రదర్శనతో స్వర్ణ పతకంతో మెరవడం విశేషం. ఈ విజయం స్ఫూర్తితో దీప ప్యారిస్ ఒలింపిక్స్‌పై గురి పెట్టింది.'చాలా సంతోషంగా ఉంది. ఎనిమిదేండ్ల తర్వాత నేషనల్ చాంపియన్‌షిప్స్‌లో పాల్గొన్నా. ఆల్‌రౌండ్ టైటిల్ గెలవడం ఎంతో తృప్తినిచ్చింది. ఇప్పుడు నా దృష్టంతా వరల్డ్ కప్ సిరీస్, ఆసియా చాంపియన్‌షిప్స్ మీదనే ఉంది' అని దీప వెల్లడించింది. వ్యక్తిగత విభాగంలో 49.55 పాయింట్లతో అగ్రస్థానంలో నిలవగా.. స్వస్తిక గంగూలీ 45.30 పాయింట్లతో రెండో స్థానంతో సరిపెట్టుకుంది. ఇక పోల్‌వాల్ట్‌లో ప్రణతి నాయక్ బంగారు పతకంతో మెరిసింది.

## నేనున్నాను.. సెంచరీ చేశాను..! సెలక్టర్లకు స్ట్రాంగ్ మెసేజ్ పంపిన పుజారా



టీమిండియా డిపెండబుల్ బ్యాటర్ ఛతేశ్వర్ పుజారా కొంతకాలంగా పేలవఫామ్ కారణంగా దక్షిణాఫ్రికా పర్యటనలో జాతీయ జట్టులో చోటు కోల్పోయినా దేశవాళీలో మాత్రం అదరగొడుతున్నాడు. రంజీ ట్రోఫీ - 2023లో భాగంగా జార?ండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో పుజారా శతకంతో కదం తొక్కాడు. 162 బంతుల్లో సెంచరీ చేసిన పుజారా.. త్వరలో ఇంగ్లండ్‌తో స్వదేశంలో జరుగబోయే ఐదు టెస్టుల సిరీస్‌లో తనకు చోటు కల్పించాల్సిందే అని జాతీయ సెలక్టర్లకు స్ట్రాంగ్ మెసేజ్ పంపకనే పంపాడు. సౌరాష్ట్ర - జార?ండ్ మధ్య రాజ్‌కోట్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పుజారా.. శతకం చేయడంతో సౌరాష్ట్ర భారీ స్కోరు దిశగా సాగుతోంది. రెండో రోజు టీ విరామ సమయానికి సౌరాష్ట్ర.. నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి 338 పరుగులు చేసింది. అంతకుముందు జార?ండ్.. తొలి ఇన్నింగ్స్‌లో 142 పరుగులకే ఆలౌట్ అయింది.రెండేండ్లుగా పుజారా స్థాయికి తగ్గ ప్రదర్శన చేయడం లేదు. 2021-22 దక్షిణాఫ్రికా పర్యటన నుంచి పుజారా.. జాతీయ జట్టులో తనదైన మార్కును చూపలేదు. ఇంగ్లండ్‌లో జరిగే కౌంటీ క్రికెట్‌తో పాటు దేశవాళీ క్రికెట్‌లో తనదైన ఫామ్ చూపిన పుజారా.. స్వదేశంలో మాత్రం విఫలమయ్యాడు. దీంతో సెలక్టర్లు.. శ్రీలంకతో 2022లో జరిగిన టెస్టు సిరీస్‌లో అతడిని పక్కనబెట్టారు. పుజారాతో పాటు రహానే కూడా జట్టులో చోటు కోల్పోయాడు. కానీ గతేడాది వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఎంట్రీ ఇచ్చిన ఈ ఇద్దరిలో పుజారా విఫలమవగా రహానే ఫర్వాలేదనిపించాడు.

## ఉప్పెనలా దూసుకొచ్చి.. ఊచకోతకు కేరాఫ్‌గా మారిన డేవిడ్ భాయ్.. వార్నర్ కెరీర్ సాగిందిలా



ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్ అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక శకాన్ని ముగించాడు. ఏకకాలంలో వన్డేలు, టెస్టులకు వీడ్కోలు పలికి బౌలర్లను ఊపిరితీసుకోనిచ్చాడు. ప్రపంచంలోని విధ్వంసక ఓపెనర్లలో ఒకడిగా పేరొందిన వార్నర్ కెరీర్ ఆసాంతం దూకుడే మంత్రగా ఆడాడు. ఆఖరి టెస్టులోనూ హాఫ్ సెంచరీతో ఫ్యాన్స్‌ను అలరించాడు. ఆస్ట్రేలియా విజయాల్లో కీలక పాత్ర పోషించిన వార్నర్ నాలుగు ఐసీసీ ట్రోఫీలు అందుకున్నాడు. 2015 వరల్డ్ కప్, 2021లో టీ20 వరల్డ్ కప్, 2023లో ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్, 2023లో వన్డే ప్రపంచ కప్ గెలిచిన కంగారూ జట్టులో వార్నర్ సభ్యుడు. అయితే.. డేవిడ్ భాయ్ కెరీర్‌లో బాల్ ట్యాంపరింగ్ వివాదం మాత్రం మాయని మచ్చలా మిగిలిపోయింది.వార్నర్ క్రీజులో ఉన్నాడంటే ప్రత్యర్థి బౌలర్లకు వణుకే. బంతిని బలంగా బాదే అతడు అన్ని రకాల షాట్లు ఆడడంలో దిట్ట. స్కూప్ షాట్ల నుంచి ఇక సెంచరీ కొట్టాక అతడి విన్యాసం చూసేందుకు రెండు కళ్లు చాలవనుకో. గాల్లో జంప్ చేస్తూ సంబురాలు చేసుకుంటాడు.చివరిసారిగా వార్నర్ వన్డే వరల్డ్ కప్‌లో శతకం సాధించి తన స్టయిల్ సెలబ్రేషన్‌తో ఫ్యాన్స్‌ను అలరించాడు. ప్రపంచ క్రికెట్‌పై బలమైన ముద్ర వేసిన డేవిడ్ భాయ్ 15 ఏండ్ల వయసులో ఈస్టర్న్ సబ్‌హర్బ్ క్లబ్‌తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. అనంతరం అండర్ -19 ఆస్ట్రేలియా టీమ్‌కు ఎంపికైన వార్నర్ శ్రీలంక పర్యటనలో దంచికొట్టాడు.అండర్ -19 జట్టుతో 2005-06లో భారత పర్యటనకు వచ్చిన వార్నర్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అంతేకాదు అండర్ -19 ప్రపంచకప్‌లో అసీస్ జట్టుకు సారథిగా వ్యహరించాడు. నిలకడగా రాణిస్తున్న అతడికి జాతీయ జట్టు నుంచి పిలుపు వచ్చింది. 2009లో టీ20ల్లో అరంగేట్రం చేసిన వార్నర్ దక్షిణాఫ్రికాపై 43 బంతుల్లోనే 89 రన్స్ కొట్టాడు.టీ20ల్లో సక్సెస్‌లో వన్డే జట్టులోకి వచ్చిన వార్దర్ సఫారీలపై హాఫ్ సెంచరీతో మెరిశాడు. అయితే.. పరిమిత ఓవర్ల స్పెషలిస్ట్ అనే కారణంతో వార్నర్ టెస్టు జట్టులో చోటుకోసం రెండేండ్లు నిరీక్షించాల్సి వచ్చింది. 2011లో న్యూజిలాండ్‌పై గబ్బాలో టెస్టుల్లో ఎంట్రీ ఇచ్చిన డేవిడ్ భాయ్ అనతి కాలంలోనే ఓపెనర్‌గా స్థిరపడిపోయాడు.

### 335 నాటౌట్

పాకిస్థాన్‌పై 2019లో అడిలైడ్‌లో జరిగిన టెస్టులో వార్నర్ వీరవిహారం చేశాడు. ట్రిపుల్ సెంచరీతో ఆస్ట్రేలియా దిగ్గజం డాన్ బ్రాడ్‌మన్ (334 రన్స్) రికార్డును బద్దలు కొట్టాడు. వన్డే తరహాలో పాక్ బౌలర్లను ఉతికారేసిన వార్నర్ 411 బంతుల్లో 39 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 335 రన్స్ కొట్టాడు.టెస్టుల్లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ నమోదు చేశాడు. 2015లో న్యూజిలాండ్‌పై వార్నర్ చెలరేగిపోయాడు. 286 బంతుల్లో 24 ఫోర్లు, 2 సిక్సర్లతో 253 రన్స్ బాది జట్టును గట్టెక్కించాడు. మరో విషయం ఏంటంటే.. అతడు రికార్డు స్థాయిలో పాకిస్థాన్‌పై ఆరు శతకాలు బాదాడు.



### మాయని మచ్చ ఇదే

ఆస్ట్రేలియా జట్టు 2018 మార్చిలో దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లింది. కేప్‌టౌన్‌లో టెస్టు మ్యాచ్ సమయంలో కామెరూన్ బ్యాన్‌క్రాఫ్ట్ సాండ్‌పేపర్‌తో బంతిని రుద్దుతూ కెమెరా కంట పడ్డాడు. అతడిపై విచారణ జరపగా.. బాల్ ట్యాంపరింగ్‌లో వార్నర్ హస్తం ఉందని తేలింది. దాంతో, ఆసీస్ ఆటగాళ్లపై మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.

### వార్నర్, స్టీవ్ స్మిత్

ఆ సంఘటనను సీరియస్‌గా తీసుకున్నబాల్ ట్యాంపరింగ్‌తో సంబంధం ఉన్న వార్నర్, స్టీవ్ స్మిత్, బ్యాండ్‌క్రాఫ్ట్‌పై క్రికెట్ ఆస్ట్రేలియా నిషేధం విధించింది. వార్నర్‌ను ఏడాది పాటు సస్పెండ్ చేయడమే కాకుండా కెప్టెన్సీ చేపట్టకుండా ఆంక్షలు విధించింది.

### సెంచరీలతో రికార్డు

కెరీర్‌లో 161 వన్డేలు ఆడిన వార్నర్ 6,932 పరుగులు సాధించాడు. 97.26 స్ట్రైక్ రేటుతో 22 సెంచరీలు బాదాడు. దాంతో, ఆసీస్ తరఫున అత్యధిక శతకాలు బాదిన రెండో క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఈ జాబితాలో మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ 29 సెంచరీలతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

## ఏలియన్‌తో కలిసి సంక్రాంతి బరిలో శివకార్తికేయన్.. 'అలయాన్' ట్రైలర్ రిలీజ్



ఏలియన్‌తో కలిసి కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ సంక్రాంతి బరిలో దిగుతున్నారు. ఆయన కథానాయకుడిగా తెరకెక్కిన క్రేజీ ప్రాజెక్టు 'అలయాన్'. సైన్స్ ఫిక్షన్ బ్యాక్ డ్రాప్ లో రూపొందించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానుంది. ఈ క్రమంలో ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా 'అయలాన్' సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు. హాలీవుడ్ రేంజ్ లో ఉన్న ఈ ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్ గా నటిస్తోంది.ఆర్ రవికుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఇషా కొప్పికర్, శరద్ కేల్కర్, భానుప్రియ, యోగి బాబు, కరుణాకరన్, బాల శరవణన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## విడుదలకు ముందే 'ఆర్ఆర్ఆర్' రికార్డు బ్రేక్ చేసిన 'గుంటూరు కారం'




టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం గుంటూరు కారం . శ్రీలీలా, మీనాక్షి చౌదరి కథనాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన లిరికల్ సాంగ్స్ లక్షల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ఫుల్ ట్రెండ్ అవుతున్నాయి. అయితే తాజాగా ఈ చిత్రం అరుదైన రికార్డు సృష్టించబోతుంది.ఈ సినిమా ఓవర్సీస్‌లో భారీ ఎత్తున విడుదల అవుతున్న విషయం తెలిసిందే. ఒక్క అమెరికాలోనే ఈ సినిమాకు సంబంధించి 5 వేలకు పైగా ప్రీమియర్ షోలు ప్రదర్శించనున్నారు. అయితే ఈ సినిమాకు ఇన్ని షోలు ప్రదర్శించడం పట్ల ఆర్ఆర్ఆర్ సినిమాపై ఉన్న రికార్డును బద్దలు కొడుతుంది. ఇప్పటివరకు అమెరికాలో అత్యధిక ప్రీమియర్ షోలు ప్రదర్శితం అయిన సినిమాగా (5408 షోలు)రికార్డు క్రియేట్ చేసింది. అయితే ఈ రికార్డును గుంటూరు కారం 5408 షోలతో బద్దలుకొట్టబోతుంది. ఇది ఆల్ టైం రికార్డ్ అంటూ చిత్రబృందం తెలిపింది. ఇక ఈ విషయం తెలుసుకున్న మహేష్ అభిమానులు ఫుల్ ఖుషి అవుతున్నారు.మరోవైపు ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేస్తున్నట్లు మేకర్స్ సోషల్ మీడియాలో ప్రకటించారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను హైదరాబాద్‌లోని యూసఫ్ గూడ పోలీస్ గ్రౌండ్‌లో భారీ ఎత్తున నిర్వహించేందుకు మేకర్స్ ప్లాన్ చేశారు. దీనికోసం పోలీసుల దగ్గర నుంచి పర్మిషన్

## 'గీతాంజలి మళ్లీ వచ్చింది'




టాలీవుడ్ హీరోయిన్ అంజలి టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం గీతాంజలి మళ్లీ వచ్చింది . 2014లో కామెడీ అండ్ హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి' సినిమాకు ఈ చిత్రం సీక్వెల్‌గా రాబోతుంది. ఇక ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి కథనాయకుడిగా నటిస్తుండగా.. సత్యం రాజేశ్, షకలక శంకర్, అలీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అంజలి 50వ సినిమాగా రానున్న ఈ చిత్రానికి కోన వెంకట్ కథ, స్క్రీన్ ప్లేను అందిస్తుండగా.. శివతుర్లపాటి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే కొత్త సంవత్సరం కానుకగా మూవీ నుంచి అంజలి ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు హీరో సునీల్ ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలా వుంటే.. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో పాడుబడిన బిల్డింగ్‌లో అంజలి, శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, షకలక శంకర్, అలీ, సునీల్ ఉండగా.. పైకి దేనినో సీరియస్‌గా చూస్తున్నట్లు ఉంది. ఇక వీళ్ళందరూ ఎందుకు అలా చూస్తున్నారు అనేది తెలియాలంటే సినిమా రిలీజ్ వరకు వెయిట్ చేయాల్సిందే.ఎంవీవీ సినిమాస్ బ్యానర్‌తో కలిసి కోన ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై కోన వెంకట్ ఈ సినిమాను తెరకెక్కిస్తుండగా.. ప్రవీణ్ లక్కరాజు సంగీతం అందిస్తున్నాడు. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

## 'తండేల్'లో నాగ చైతన్య లుక్ అదుర్స్..




చందూ మొండేటి దర్శకత్వంలో నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటిస్తున్న 'తండేల్' మూవీ ప్రచార వీడియో ఆకట్టుకునేలా ఉంది. గీతా ఆర్ట్స్ బ్యానర్ పై అల్లు అరవింద్ సమర్పణలో రూపొందుతున్న ఈ సినిమా ప్రచార వీడియోను శనివారం రిలీజ్ చేశారు. ఇందులో నాగ చైతన్య జాలరిగా నటించారు. చేపలు పడుతూ సముద్రంలో దారి తప్పి, పాకిస్తాన్ సైనికులకు హీరో దొరికిపోతాడు. ఇక్కడ అతనికోసం హీరోయిన్ ఎదురుచూస్తూ ఉంటుంది. ఈ సన్నివేశాలపై రూపొందిన ప్రచార వీడియో ఆసక్తికరంగా ఉంది. కాస్త యాక్షన్ ను, మరికాస్త దేశభక్తిని మేళవించి సినిమాను రూపొందిస్తున్నట్లు ప్రచార వీడియోను బట్టి తెలుస్తోంది.తండేల్ మూవీకి శ్రీకాకుళం సమీపాన జరిగిన ఒక సంఘటన ఆధారమని తెలుస్తోంది. ఉత్తరాంధ్ర యాసలో నాగచైతన్య పలికిన డైలాగులు ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ మూవీకి దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించగా నవీన్ నూలి ఎడిటర్.

## ఇట్స్ అఫీషియల్.. రామ్ చరణ్ సినిమాకి రెహమాన్ సంగీతం




టాలీవుడ్ స్టార్ హీరో రాంచరణ్ ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న గేమ్ ఛేంజర్‌లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపు కుంటుంది. ఇక ఈ సినిమా అనంతరం ఉప్పెన ఫేం బుచ్చి బాబు సన దర్శకత్వంలో రాంచరణ్ 16వ సినిమాకు గ్రీన్ సిగ్న ల్ ఇచ్చాడు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రీ ప్రొడక్షన్స్ పనులు జరుగుతుండగా త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్.నేడు ప్రముఖ సంగీత దర్శకుడు ఎ.ఆర్. రెహమాన్ పుట్టినరోజు. ఈ సందర్భంగా త్వరలో తెరకెక్కనున్న 16 సినిమాకి ఎ.ఆర్. రెహమాన్ సంగీతం అందించబోతున్నట్లు మైత్రి మూవీ మేకర్స్ ప్రకటించారు. ఇంకా టైటిల్ ఫిక్స్ కానీ ఈ ఈ చిత్రం స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో రాబోతుంది.

## కరేబియన్ సముద్రంలో కూలిన విమానం.. ఇద్దరు కూతుళ్లు సహా హాలీవుడ్ నటుడు దుర్మరణం





**లాస్ఏంజెలస్:** ప్రముఖ హాలీవుడ్ నటుడు క్రిస్టియన్ ఒలివర్ , అతని ఇద్దరు కూతుళ్లు విమాన ప్రమాదంలో మరణించారు. వెకేషన్‌లో భాగంగా ఒలివర్ తన కుటుంబంతో కలిసి గ్రెనడైన్స్‌లోని బెక్వియా ద్వీపం నుంచి సెయింట్ లూసియాకు వెళ్తున్నారు. ఈ క్రమంలో బెక్వియాలో టేక్‌ఆఫ్ అయిన కొద్దిసేపటికే విమానం కరీబియన్ సముద్రంలో కుప్పకూలింది. దీంతో 51 ఏండ్ల ఒలివర్‌తోపాటు ఆయన ఇద్దరు కుమార్తెలు మడిత, అన్నీక్ అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంలో పైలట్‌కూడా మృతిచెందారు. సమాచారం అందుకున్న కోస్ట్‌గార్డ్ సిబ్బంది మత్స్యకారులతో కలిసి వారి మృతదేహాలను వెలికితీశారు.జర్మనీలో పుట్టిన ఒలివర్.. 'ది గుడ్ జర్మన్' అనే సినిమాతో వెండితెరకు పరిచయమయ్యారు. 2008లో వచ్చిన యాక్షన్-కామెడీ చిత్రం 'స్పీడ్ రేసర్'లో జార్జ్ క్లూనీతో కలిసి బిగ్ స్క్రీన్‌పై కనిపించారు. కెరీర్ ప్రారంభంలో టీవీ షోలు చేసిన ఆయన ఇప్పటివరకు ఆయన 60కిపైగా సినిమాల్లో నటించారు.


## భారీ ధరకు అమ్ముడైన 'దేవర' ఆడియో హక్కులు

టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ చేస్తున్న తాజా చిత్రం 'దేవర'. కొరటాల శివ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీదేవి గారలపట్టి జాన్వీకపూర్ 'దేవర'తో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అవుతుంది. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి తారక్ లుక్‌తో పాటు సైఫ్ అలీఖాన్, జాన్వీకపూర్ ఫస్ట్ లుక్ పోస్టర్‌లను రిలీజ్ చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక సంక్రాంతి కానుకగా జనవరి 08న సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేయనున్నారు మేకర్స్.ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా ఆడియో హక్కులు భారీ ధరకు అమ్ముడయ్యాయి. ప్రముఖ మ్యూజిక్ సంస్థ టీ సిరీస్ దేవర ఆడియో హక్కులను భారీ ధరకు కొనుగోలు చేసింది. అయితే ఎంత ధరకు అమ్ముడైన విషయం మాత్రం మేకర్స్ వెల్లడించలేదు. ఇక ఈ సినిమాకు తమిళ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.




## టాలీవుడ్‌లోకి మరో వారసుడు ఎంట్రీ..

### - మంచు విష్ణు కొడుకు ఎంట్రీ



మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'. ముఖేశ్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో మలయాళ స్టార్ హీరో మోహన్‌లాల్, ప్రభాస్‌తో, ఎం.మోహన్‌బాబు వంటి హేమాహేమీలు నటిస్తున్నారు. తాజాగా మంచు ఫ్యామిలీ నుంచి మూడోతరం నటుడు ఈ సినిమాతో ఎంట్రీ ఇవ్వబోతున్నాడు.విష్ణు తనయుడు మంచు అవ్రామ్ 'కన్నప్ప'తో బాల నటుడిగా ఎంట్రీ ఇవ్వనున్నారు. దీంతో ఈ చిత్రంలో ఒకే ఫ్యామిలీకి చెందిన మూడు తరాలు నటిస్తున్నట్టు అయ్యింది. అవ్రామ్ పాత్రకు 'కన్నప్ప'లో చాలా ప్రాధాన్యత ఉన్నట్టు తెలుస్తోంది. మంచు విష్ణు మాట్లాడుతూ 'నా కొడుకు అవ్రామ్ కీలక పాత్రలో నటించడం చాలా గర్వకారణం. ఇది మా కుటుంబ మూడు తరాల కలయికతో వస్తున్న అరుదైన సినిమా' అని చెప్పుకొచ్చారు.

## ఫ్రెండ్ సంగీత్‌లో బుట్టబొమ్మ సందడి.. అరబిక్ కుత్తూ పాటకు స్టెప్పులేసిన పూజా హెగ్డే

టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే ఈ వీకెండ్‌లో బిజీబిజీగా గడుపుతోంది. తన ఫ్రెండ్ వెడ్డింగ్‌కు హాజరైన పూజా.. అక్కడ సందడి చేసింది. సంగీత్ కార్యక్రమంలో స్టెప్పులతో ఇరగదీసింది.కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ తలపతి, పూజా హెగ్డే జంటగా నటించిన చిత్రం బీస్ట్ . గతేడాది ఏప్రిల్‌లో విడుదలైన ఈ చిత్రం మంచి టాక్ సొంతం చేసుకుంది. ఇక ఈ చిత్రంలోని 'అరబిక్ కుత్తూ' సాంగ్ గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఆ బీట్‌కు ప్రతి ఒక్కరూ రీల్స్ చేసి సందడి చేశారు. తాజాగా పూజా సైతం తన ఫ్రెండ్ సంగీత్‌లో ఇదే పాటకు స్టెప్పులేసి సందడి చేసింది. దాంతోపాటు అల్లు అర్జున్‌తో కలిసి నటించిన 'అల వైకుంఠపురం' చిత్రంలోని 'బుట్టబొమ్మ' పాటకు కూడా స్టెప్పులేసింది.


రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

తెలుగు దినపత్రిక

59 TV తెలుగు

తెలుగు లో రాయగల సమర్థత , సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక

మీకు సరైన వేదిక

అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించల్సిన ఫోన్ నెంబర్ లు

91 90525 22626
91 98485 99616

email: telanganaveenaofficial@gmail.com
Website: https://telanganaveena.com/



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written